# మొక్క మింగిన బాంబు

"సుజనశ్రీ"

ప్రొఫెసర్ రెడ్డిగారు రిటైరయి, గణపవరం లోని తన సొంత ఇంట్లో ఉంటున్నారన్నా విషయం వినగానే నాకు ఆశ్చర్యం వేసిన మాట నిజమే! మరి అందుకు సరైన కారణం లేకపోలేదు. మొదటి నుంచీ సిటీలైఫ్‌కి అలవాటు పడిన మనిషి పల్లె వాతావరణంలో అసలు ఉండ లేడు. సినిమాలు, కాఫీ హోటళ్ళూ, బార్‌లూ, క్లబ్‌లూ వీటితో క్షణం తీరికలేకుండ గడిపే విలాస వంతులు, మారుమూల పల్లెలో ఏ పనీలేకుండా కాలక్షేపం చేయగలగడం కొంచెం దుర్లభమే.

ప్రొఫెసర్ రెడ్డిగారు నాకు గురుతుల్యుడు. యూనివర్శిటీలో ఎం. ఎస్ సి. చదివేటప్పుడు మాకు ఆయన ప్రొఫెసర్. నేనంటే ఎంతో అభిమానంగా ఉండేవాడు. నేను చదువు పూర్తి చేసుకుని లెక్చరర్‌గా దూరదేశం వెళ్ళిపోయాను.

గణపవరం లాంటి పల్లెలో ఎంత సొంత ఊరైనా ప్రొఫెసర్ రెడ్డిగారు స్థిరపడ్డారని తెలియగానే వేసవి సెలవుల్లో తప్పకుండా వెళ్ళి రావాలని నిర్ణయించుకున్నాను. ఆ విషయమే ఆయనకు ఉత్తరం కూడా రాశాను.

ప్రొఫెసర్ రెడ్డిగారు ఆప్యాయంగా ఆహ్వానించారు నన్ను. ఆయన ఇల్లు పెద్దది. చుట్టూ బోలెడంత ఖాళీ స్థలం, రకరకాల పూలమొక్కలు ఉన్నాయి.

పై అంతస్థులో ఒక వైపు తన సొంత లేబరేటరీని నెలకొల్పారు రెడ్డిగారు. రిటైరయిన తరవాత గూడ హాయిగా విశ్రాంతి తీసుకోకుండా ఎప్పుడు ఏవేవో ప్రయోగాలు చేస్తుంటారని ఆయన భార్యామణిగారి ఫిర్యాదు. ప్రపంచంలో ఏ నూతన ప్రక్రియను ఆశించి ఆ వృద్ధాప్యంలో కూడా కష్టపడుతున్నారని ఎవరికీ తెలియదు.

నేను వెళ్ళేసరికి అంత కొంపలోనూ ఆయన ఒక్కరే ఉంటున్నారు. ఏదైనా కొత్త ఎక్స్‌పెరిమెంట్ మొదలెట్టినప్పుడల్లా ఆయన భార్య తన పుట్టింటికో లేక దూరాభారంలో ఉన్నతోద్యోగం చేస్తున్న కొడుకు దగ్గరకో వెళ్ళిపోతూ ఉంటుందట. ఏ క్షణంలో ఏ పరిశోధన వికటిస్తుందో, ఏ ప్రయోగంలో ఏది వ్యక్రించి, పెద్ద ప్రేలుడు సంభవించి ఆ ఇల్లూ, ఆ ఇంట్లోని వాళ్ళే తునా తునకలై పోతారో అని మిసెస్ రెడ్డి భయం.

రాత్రిపూట ఆ ఇంట్లో నేనూ, రెడ్డి, ఆల్సేషియన్ కుక్కా ఇవే ఆ ఇంట్లో తిరుగాడే ప్రాణులు. నౌకరు సర్వయ్య వేళకు వంటచేసి పెట్టి వెళ్ళిపోయేవాడు, రాత్రయేసరికి.

ప్రొఫెసర్ రెడ్డి విసుగుదలో, అలసటో వచ్చినప్పుడు మాత్రమే నా దగ్గరకు వచ్చేవాడు. ఇద్దరం లాన్‌లో కుర్చీలు వేసుకుని కూర్చునే వాళ్ళం. కాస్సేపు కబుర్లు చెప్పుకున్నాక రెడ్డి తిరిగి తన లాబ్‌లోకి వెళ్ళిపోయే వాడు. నేను పుస్తకం లోకి జారుకునే వాణ్ణి.

లేబరేటరీలో అప్పుడప్పుడు ప్రేలుళ్ళు వినవచ్చేవి. దీపావళిలో కాల్చే ఆటంబాంబులు ప్రేలుడులా ఉండేవి ఆ శబ్దాలు. మొదటిసారిగా ప్రేలుడు విన్నప్పుడు కంగారుగా లేబ్‌లోకి పరుగెత్తాను.

"రెడ్డిగారూ! ఎక్కడ? మీకేం అపాయం జరగలేదు గదా?" అని ఆత్రతగా అడిగాను.

"అబ్బే! నాకేం ఫర్వాలేదు, మిస్టర్ రావ్! ఇలాంటి ప్రేలుళ్ళు వంద వినవచ్చినా మీరేం కంగారు పడనక్కరలేదు. మీరు మీ గదిలో నిశ్చింతగా విశ్రాంతి తీసుకోండి!" అని హామీ ఇచ్చాడు రెడ్డి.

దాంతో అలాంటి చిన్న చిన్న ప్రేలుళ్ళను నేను ఖాతరు చేయటం మానేశాను.

నేను ప్రొఫెసర్ రెడ్డి గారింటికి వచ్చి అప్పటికి వారంపైనే అవుతుంది.

ఆ రోజు సాయంత్రం రెడ్డి చిరునవ్వులు చిందిస్తూ లేబరటరీలోంచి బయటికి వచ్చాడు. అతడి చేతిలో టీ కప్పు ఉంది. దాని నిండా మీగడ లాంటి తెల్లని పదార్థం ఉంది.

"ఈ నేటికి నా ప్రయోగం సార్థకం అయింది" అన్నారు రెడ్డి కుర్చీలో కూర్చుంటూ. టీ కప్పుని మా ఇద్దరి మధ్య ఉన్న టీ టేబుల్ మీద ఉంచారు.

"మీరు పుట్టినప్పట్నుంచీ ఏదో ఎక్స్‌పెరిమెంట్ చేస్తూనే ఉన్నారు గదా? ఇప్పు డీ ప్రయోగం దేన్ని గురించి?" అనడిగాను చిరునవ్వుతో.

"నే నొకరకమైన ప్రేలుడు పదార్థాన్ని కని పెట్టాను. పిడికెడు పదార్థం పది బాంబులు పెట్టు. ఆ ప్రేలుడికి పెద్ద పెద్ద బిల్డింగులు సైతం పిండి అయిపోవాల్సిందే! ఆ కప్పులో ఉన్నది అదే— ఒక అవున్సు ప్రేలుడు పదార్థం! ఈ క్షణంలో, అది గనుక ప్రేలడం సంభవిస్తే, ఈ ఇల్లూని మీరూ, నేనూ నామరూపాలు లేకుండా పోతాం. ఇంటి స్థానంలో బూడిద కుప్ప ఉంటుంది. అందులో నీ ఎముక గానీ, నా ఎముకగానీ మెడికల్ ఎనాలిసిస్‌కి గూడ దొరకదు." గర్వంగా అన్నాడాయన.

"చాల్లెండి ప్రొఫెసర్! ఇంతటి ప్రమాదకరమైన పదార్థాన్ని తెచ్చి చల్లగా నా ముందు ఉంచి, తీరిగ్గా కబుర్లు చెబుతున్నారా? మీకూ మీ ఆతిథ్యానికీ ఒక నమస్కారం! ఈ రాత్రికే నేను తిరుగు ప్రయాణమై పోతాను." బెదురుబెదురుగానే అన్నాను. నా మాటలు ముగించే లోపలే ఆ పదార్థం ఎక్కడ పేలుతుందో అని!

"మరీ అంత కంగారు పడల్సిన పని లేదు. మిస్టర్ రావ్! ఈ పేలుడు మందు అతి సురక్షిత మయింది. దానికి అగ్గిపుల్ల గీసి అంటించు. అది మండదు! సుత్తితో దాన్ని ఇంకా నలగ్గొట్టు! అది పేలదు. కానీ ఆ పదార్థంలో ఒక అర అవున్సుపాలు కానీ, పెరుగు కానీ కలిపావంటే వెంటనే అది ప్రేలి పోతుంది.

"ఇలాంటి ప్రయోగం ఎందుకు చేస్తున్నానంటే ప్రపంచంలో ప్రేలుడు పదార్థా లన్నీ ఫ్లేమబుల్ గూడ్స్ కింద జమ కట్టారు కదా! రైలులో కానీ, విమానంలో కానీ వీటిని రవాణా చేయాలంటే ప్రత్యేక రక్షణలు ఏర్పాటు చేయాలి. సిగరెట్, అగ్గిపుల్ల లాటి వాటిని వాటి చాయలకు రానివ్వకూడదు. ఈ బాధల్ని అంతం చేయటానికే ఈ రూపంలో తయారు చేశాను, ఈ ప్రేలుడి మందుని! దీని పక్కనే కూర్చుని నిర్విచారంగా సిగరెట్ తాగవచ్చు. పెట్రోల్ పోసి అంటించినా అది ప్రేలదు." ప్రొఫెసర్ రెడ్డి గర్వంగా చెప్పుకు పోతున్నాడు.

"మీ రలా ఖచ్చితంగా చెప్పటం బాగాలేదు. మీ పరిశోధనలో ఏదైనా పాయింట్‌ని మీరు గమనించటం మరిచారనుకోండి! మీకు తెలియని పరిస్థితుల్లో అది గభాలున ప్రేలిపోవచ్చు. కనుక నేను ఈ ఇంట్లో ఉన్నంత సేపూ దాన్ని ఇంట్లో ఉంచవద్దు!" అంటూ ఆ కప్పును తీసుకుని నేను గార్డెన్‌లోకి నడిచాను.

దట్టంగా ఉన్న ఒక పూలచెట్టు పాదులో దాన్ని ఎవరికీ కనపడకుండా దాచాను.

మళ్ళీ నేను లోపలకు వచ్చేదాకా, నా చర్యకు ప్రొఫెసర్ రెడ్డి నవ్వుతూనే ఉన్నాడు.

"అంత పిరికితనం అయితే ఎలానోయ్! ఇంతకీ దాన్నెక్కడ దాచావ్? చెట్టు పాదులోనా? ప్! గణగణ మండే పొయ్యిలో ఉంచాల్సిందోయ్!"

ఇంతలో రెడ్డిగారి కోసం ఎవరో వచ్చారు.

"సార్! మీకు ట్రంకాల్ వచ్చింది!" అని, చెప్పాడు ఆ వచ్చిన వ్యక్తి.

రెడ్డిగారి ఇంటికి ఫర్లాంగు దూరంలో ఇళ్ళు ఉన్నాయి. ఆ ఇళ్ళు దాటాక పోస్టాఫీసు ఉంది. అక్కడే టెలిఫోన్ ఉంది. అక్కడనుండే మనిషి వచ్చాడు.

ప్రొఫెసర్ రెడ్డిగారు కుర్చీలోంచి లేచారు.

"మిస్టర్ రావ్! ఒక్క క్షణంలో వచ్చేస్తాను" అన్నాడు.

నాకు ఒక్కడ్నే ఆ ఇంట్లో ఉండడానికి మనసు ఒప్పలేదు.

"సార్! నేనూ మీతో వస్తాను" అన్నాను.

ఇద్దరం గేటుకు తాళం వేసి బయలు దేరాము. ప్రహారీ గోడ లోపల, ఆవరణలో ఆల్సేషియన్

కుక్క టైగర్ ఉంది కనక దొంగ భయం లేదు.

రెడ్డిగారి భార్య టెలిఫోన్ చేసింది. తను ఇంకా కొన్నాళ్ళు తల్లిగారి దగ్గరే ఉంటానని చెప్పింది, ఆయన ఆరోగ్యం గురించి విచారించింది.

ఫోన్‌కాల్ ముగించి మళ్ళీ ఇంటికి తిరిగి వచ్చేసరికి అరగంట గడిచింది.

గేటు తాళం తీసి లోపల ప్రవేశించాం. టైగర్ వరండా మెట్ల మీద పడుకుని కాళ్ళు నాక్కుంటున్నది తీరిగ్గా.

నేను, రెడ్డి టీ కప్పు దాచిన పొద దగ్గరకు నడిచాం. నేను ఈ ఇంట్లో ఉన్నంత వరకూ, దాన్ని బయటకు తీయరాదని రెడ్డిగార్ని ఒప్పించాను. అంతవరకూ ఆ పేలుడు మందును భూమిలో పూడ్చి ఉంచాలని నిర్ణయించాం.

సామాన్ల గదిలోకి వెళ్ళి పలుగూ, పారా తీసుకుని మరీ పొదదగ్గరకు వెళ్ళాం. పొదలో కప్పు కేసి చూడగానే ఇద్దరం త్రుళ్ళిపడి పోయాం.

కప్పులో మీగడ లాంటి ప్రేలుడు పదార్థం రవంతకూడా లేదు. ఎవరో కప్పుని శుభ్రంగా కడిగేసినట్టుగా కప్పు శుభ్రంగా, తెల్లగా ఉంది.

రెడ్డి అనుమానం వింటుంటే నాకు నవ్వు వచ్చింది. ఎవరో తన పరిశోధనలను చాటుగా కనిపెట్టి, ప్రయోగ ఫలితాన్ని కాజేసి ఉండాలన్నాడు. వాడెవడో తన లాటి సైంటిస్టే అయి ఉంటాడనేందుకు సందేహం లేదని వాదించాడు. ఇందులో విదేశీయుల హస్తంకూడా ఉందని అనుమానించాల్సి వస్తుందన్నాడు.



ఆయన అనుమానం నాకు సబబుగా తోచలేదు. మరెవరో శాస్త్రజ్ఞుడే దాన్ని దొంగిలించి ఉంటే కప్పులో సహా ఎత్తుకు పోయే వాడు కదా! కేవలం ప్రేలుడు పదార్థాన్ని మాత్రమే సంగ్రహించి కప్పుని ఎందుకు వదిలేస్తాడు?

కనక ఇది మనుషుల పని కాదని నిర్ధారణ చేశాను.

"ఆ ప్రేలుడు పదార్థం రుచి ఎలా ఉంటుంది?" అనడిగాను ఆయన్ని!

"తీయగా ఉంటుంది!" రెడ్డిగార్ను ఒక్క క్షణం ఆలోచించిన మీదట చెప్పారు.

"అంటే అది మెత్తగావిూగడ లాగేఉంటుందా?"

"అవును! కానీ దాన్ని తిన్నంత మాత్రాన ఏ ప్రమాదం జరగదు. ఏదైనా పాలూ, పెరుగు లాంటి పదార్థాలు తిననంత వరకూ!"

"అయితే మీ ప్రేలుడు పదార్థం ఏమయిందో నేను చెప్పగలను. మీ కుక్క టైగర్, ఆ వెధవ టైగర్ అదే దీన్ని తినేసి ఉంటుంది. అంత పెద్ద ప్రమాదాన్ని కడుపులో దాచుకుంది. ఆ టైగర్ పాలు కానీ, పెరుగు కానీ తాగిందో దాన్ని చుట్టూరా ఉన్నవన్నీ ప్రేలుడులో నాశనం అవటం ఖాయం. కనక మరొక క్షణంకూడా వృధా కానీయక, తుపాకీ తీసుకు వచ్చి ఆ కుక్కను కాల్చి చంపటమో ఏదో చేయండి!"

అంతకన్న నాకు మరో సదుపాయం కనుపించ లేదు.

టైగర్ మెట్లమీద పడుకునికాళ్ళు నాకుతూంది. తేరగా వచ్చిన తీపి పదార్థం తిని దానికి మత్తుగా ఉందేమో!

"నాయనా! నీకు పుణ్యం ఉంటుంది. అంత పని చెయ్యకు! ఆ టైగర్ మా ఆవిడ వాళ్ళ పుట్టింటి నుంచి తెచ్చుకున్న ఆస్తి. దాన్ని చంపినట్లు తెలిస్తే మా ఆవిడ నన్నుకూడా షూట్ చేసి పారెయ్య గలదు."


"అలా అయితే దాన్ని కనీసం గొలుసులతో నయినా బంధించిఉంచండి సార్!" ఉసూరుమంటూ అన్నాను.

"అది నన్ను చూస్తేనే గుర్రుమంటుంది. కావాలంటే నీవే దాని మెడకు గొలుసు తగిలించు." రెడ్డి ఆ కుక్కని బంధించటానికి కూడా వెనుకాడాడు.

"చాల్లెండి! పిడికెడు ప్రేలుడు పదార్థాన్ని కడుపులో పెట్టుకున్న కుక్క జోలి కిపోయేకన్నా పిచ్చికుక్క చేత కరిపించు కోవడం మంచిది. పోనీ ఆ కుక్కను ఏదైనా గదిలోకి తీసుకుపోయి బంధించు దాం. తెల్లారేసరికి పదార్థంలో ఉన్న విషప్రభావానికి ఆ కుక్క రేపు ఉదయానికి చచ్చి పూరుకుంటుంది!"

"ఇజ్జా! ఇజ్జా!" అంటూ టైగర్‌ని పిలుస్తూ లోని కెళ్ళాం. కానీ మా ఆహ్వానాన్ని ఖాతరు చేసినట్టు లేదు అది. మమ్మల్ని గమనించనట్టే, తన కాళ్ళు నాకుతూ పడుకుని ఉంది.

ఆ కుక్క వంకే చూస్తూ హాల్లో సోఫా కమ్ బెడ్ మీద కూర్చున్నాం ఇద్దరమూ. పావు గంట




గడిచింది. టైగర్‌కి ఆ కలయింది కాబోలు. పడు కున్న చోటునుంచి లేచింది. తోకాడిస్తూ మా దగ్గరకు వచ్చింది.

నా కళ్ళకు మా దగ్గరకు వచ్చేది టైగర్‌లా కనుపించ లేదు. ఏదో పెద్ద బాంబు కదిలి వస్తున్న ట్టుగా తోచింది. దాన్ని లాలించే వోపిక లేదు మాలో. దాన్ని పిలుస్తూ మెట్లెక్కి పై అంతస్తుకు వెళ్ళాం. టైగర్‌కూడా మెట్లెక్కి వచ్చింది. మమ్మల్ని అనుసరిస్తూ. రెడ్డిగారూ, నేనూ ఇద్దరం ఒక గదిలోకి నడిచాం. కుక్కకూడా మాతో పాటే లోపలకు రాగానే, మేం బయటకు పరుగెత్తి కుక్కను గదిలోనే ఉంచి, తలుపులు మూసేయాలని మా ప్లాను.

మా మనసులోని ఆలోచనల్ని టైగర్ పసి గట్టిందో ఏమో అది గదిలోకి రాలేదు. గడపకు అవతలే నిలబడి పోయింది తోకాడిస్తూ. దాన్ని కాలితో ఎడాపెడా తందామనిపించింది నాకు.

రెడ్డిగారు చికాకు పడ్డారు. "దీనికీ అచ్చం నా భార్య గుణాలే అబ్బాయి. నా మాట ఆవిడ ఎంత బాగా వింటుందో, ఇదీ అంతే!"

క్షణ క్షణానికీ నాలో ఆవేదన ఎక్కువౌతూంది. ఆదుర్దా పెరిగి పోతున్నది. చివరకు ఏం చేయటానికీ పాలు పోలేదు.

"మనం ముందు ఈ ఇంట్లోంచి తక్షణం బయటకు పోదాం! ఇళ్ళు ఉన్నా చోట ప్రేలుడు సంభవిస్తే ప్రమాదం! అదే ఖాళీ ప్రదేశంలోనో, మైదానంలోనో అయితే మరిక హాని ఉండదు, కనక మనం ఈ కుక్కను వెంట పెట్టుకుని పూర్తి బయటకు పోదాం! అక్కడ ఏదైనా మరో జంతువు కనపడితే, దాన్ని తరుముకుంటూ కుక్క చాలా దూరం పోతుంది. ఆ రకంగా మనం దాని పీడ వదిలించుకో వచ్చు ప్రొఫెసర్!"

పాపం! రెడ్డిగారి అవస్థ వర్ణనాతీతం. చిన్న పిల్లాడిలా నేను ఎలా చెబితే అలానడుచుకుంటున్నాడు.

ఇద్దరం బయటకు నడిచాం. మా అదృష్టం బాగుంది. టైగర్‌కూడా మమ్మల్ని అనుసరించి వచ్చింది. మా చుట్టూ వలయాకారంలో ప్రదక్షిణాలు చేస్తూ గెంతుతూ పోతున్నది టైగర్.

రోడ్డుమీద రాత్రివేళ చీకట్లో పోతున్నాం. ఇంటి నుంచి దాదాపు మైలు దూరం వచ్చేశాం నేనూ, రెడ్డి, టైగర్. కానీ టైగర్ దృష్టిని ఆకట్టుకునే జంతువు ఏదీ తారస పడలేదు ఆ చీకటిలో.

టైగర్‌ని వదిలించుకునేందుకు మేం చేసిన యత్నాలన్నీ వృధా కావడంతో మాలో నిరాశ పెరుగు కుంది. విసుగెత్తి రోడ్డు పక్కనే ఉన్న బండపై కూలబడ్డాం. టైగర్‌కూడా అలిసిపోయిన దానిలా నాకు ఆనుకునే కూర్చుంది.

అలా ఒక పావు గంట గడిచింది. దూరంగా సైకిలు తొక్కుకుంటూ ఎవరో వస్తున్నారు. సైకిల్ వాలాలంటే టైగర్‌కి ఎక్కడ లేని కసి. రెడ్డిగా రింటి ముందు నుంచి వెళ్ళే సైకిల్ వాలాలపై అనేకసార్లు దాడి చేసి, రెడ్డిగారికి చీవాట్లు తెప్పించింది కూడా.

ఆ కుక్క దృష్టిని సైకిల్ వాలా వైపు మళ్ళించేం దుకు గాను నేను "ఇజ్జా! ఇజ్జా! ఇష్యా! ఇష్యా!" అన్నాను మెల్లిగా సైకిల్ వాలా వైపు చెయ్యి చూపుతూ.

ఎప్పుడూ కసిగా సైకిళ్ళ మీద పోయే వాళ్ళపై వెంటబడే టైగర్ ఆ రోజు సాధువుగా మారి పోయింది. దూరంలో ఉన్న సైకిల్ వంకా, నావంకా మార్చి మార్చి చూసింది. కానీ ఉన్న చోటునుంచి అంగుళం మేరకూడా కదల్లేదు.

కానీ నేను కుక్కను ఉసి కొల్పటాన్ని సైకిల్ మీద వస్తున్న వ్యక్తి పసి గట్టేశాడు. వాడిని బహుశా పాము చెవులు అయి ఉండాలి. మా దగ్గరకు రాగానే సైకిల్ దిగి మమ్మల్ని నానా తిట్లు తిట్టాడు. ఆల్సేషియన్ కుక్కని దాని వెంట వెళ్ళే వాళ్ళపై

అది ఆ వ్యక్తి చచ్చేదాకా అలాగే ఉండిపోతుంది. కాని, ఇంకో రకం అపనమ్మకం ఉంది. అది మానవ వాళి ప్రగతికి జీవగ్ర(ర). ఈ రెండో రకం వాళ్ళు హఠాత్తుగా తమకు ఒక కొత్త నిజం ఎదురయినప్పుడు, అది మేలిదని తెలిసినప్పుడు—ఇన్నాళ్ళు, ఇన్నేళ్ళు నాకు ప్రియాతి ప్రియంగా ఉండిన ఈ పాత, పరిచయమైన సత్యం వదలి వేయవలసిన ఘడియ వచ్చేసింది''—అని దానిని నిజాయితీతో వదిలి వేయగలరు. కొత్త సత్యానికి స్వాగతం పలకగలరు. వాళ్ళ యొక్క ఆ నాస్తికతే లేకపోతే మతం, సంస్కరణ పునరుజ్జీవనం ఏదీ లేదు. మానవ జీవనం అంతా నిల్వ ఉండిపోయిన కుళ్ళు నీటిలో కంపుకొట్టేది'' అన్నాడు.

ఈ సజీవమైన నాస్తికత, నిజాయితీ గల నాస్తికత సైన్సులో ప్రతిక్షణం కనపడుతుంది. సైన్సు కన్న ప్రత్యక్ష సత్యం ఏముంది?

అణువును విభజించడం సాధ్యం కాదు.

అని నిన్న అన్న సైన్సే నేడు అందుకు భిన్నంగా చెబుతున్నది.

న్యూటన్ రాజుగా ఏలిన ఫిజిక్సు, ఐన్‌స్టీన్‌తో కొత్త అవతారం ఎత్తింది.

అంటే సైన్సు - నేటి రాజకీయవేత్తలా రంగులు ఫిరాయిస్తున్నదా? లేదు. ''నిజం అన్వేషణ'' తప్ప మరొక ధ్యేయం లేని సైన్సులో నిజాలు అబద్ధాలు, మానావమానాలు, స్థిర అస్థిరాలు లేవు. అది గంగలాటిది. వెయ్యేళ్ళ కింద నీ పూర్వీకులు స్నానం చేసిన ఆ గంగలోనే నువ్వూ మునక లేస్తున్నావు. కాని, నువ్వు నిమిషం కింద మునిగిన గంగ వేరు, ఈ క్షణం గంగవేరు. అందుకనే గంగను జవహర్లాల్—''ఎటర్నల్ అండ్ ఛేంజింగ్'' అన్నాడు. సైన్సూ అలాటిదే! అన్ని సత్యాలు అలాటివే. అవి విస్తరిస్తూ, లోతవుతూ, కొత్త దిశలను వెతుక్కుంటూ వెళతాయి. మారుతూ ఉంటాయి. శాశ్వతంగా ఉంటాయి.

నిన్నటి అపనమ్మకం నేటి నమ్మకం.

నిన్నటి నమ్మకం ఈనాటి అలవాటు.

నిన్నటి అలవాటు ఇవాళ్టి ప్రశ్న—అనగా అపనమ్మకం


అంచేత, మిత్రమా!

అంతం కాదిది— ఆరంభమే!

'ఆలిస్ ఇన్ వండర్లాండ్'లో లూయిస్ కెరోల్ సెలవిచ్చినట్లుగా—

''నౌ, హియర్, యు సీ, ఇట్ టేక్స్ ఆల్ ద రన్నింగ్ యు కెన్ డు, టు స్టే ఇన్ ద సేమ్ ప్లేస్, ఇఫ్ యు వాంట్ టు గెట్ సమ్వేర్ యెల్స్ యు మస్ట్ రన్ అట్లీస్ట్ ట్వైస్ ఆజ్ ఫాస్ట్ ఆజ్ దట్.'' ( ఉన్న చోటనే ఉండాలంటే శాయశక్తులా పరుగెత్తు, కాస్త ముందుకు వెళ్ళాలి అంటే రెట్టింపువేగంతో పరుగెత్తు.)

(బ్రహ్మ సమాజపు పెద్ద అయిన మహర్షి దేవేంద్రనాథ్‌ని — ''అయ్యా! మీరు దేవుడిని చూశారా?'' అని నిలవేశాడు ఒక యువకుడు. ఆయన సరయిన సమాధానం చెప్పలేదు. ఆ యువకుడు



ఇంకో ఆయన దగ్గర కెళ్ళి ఇదే ప్రశ్నను వేశాడు.

అందుకాయన ''నాయనబ్బాయ్! నా ఎదుట నువ్వున్నావు కదా—నీ కన్న స్పష్టంగా దేవుడిని చూస్తుంటాను. దేవుడిని చూడవచ్చు. మాట్లాడవచ్చు. కాని దేవు డెవరికి కావాలోయ్? మనుషులందరూ పెళ్ళాం కోసం, పిల్లల కోసం, ఆస్తి కోసం ఏడుస్తున్నారు కాని, దేవుడి కోసం ఏడవడం లేదే? దేవుడి కోసం మనసారా ఏడిస్తే, ఎందుకు కనపడడూ?'' అన్నాడు.

అలా అన్న ఆయన పేరు రామకృష్ణ పరమహంస. అనిపించిన వాడు వివేకానందుడు.

ఆ విధంగా అపనమ్మకంతో, ప్రశ్నతో మొదలయింది మానవ జాతి చరిత్రలో వివేకపు, ఆనందపు అధ్యాయం! అపనమ్మకం మంచి ఆరంభం కాదని ఎవ రనగలరు?

''అయినా సరే నేను నా కళ్ళతో చూడనిదే నమ్మనంతే'' అంటాడు మిత్రుడు.

వాస్తవం!

వో. కే. మీరు దేనితో చూస్తారు? కళ్ళతో, అవునా —

24 నెగెటివ్‌లు వరుసగా ఉన్న ఒక ఫిల్మును ఒక సెకండు కాలంలో ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శిస్తే దేని కది చలన రహితంగా ఉన్న బొమ్మలు— కలిసిపోయి పరుగెడుతున్నట్లు, నడుస్తున్నట్లు, నాట్యం చేస్తున్నట్లు చెబుతుంది మన కన్ను. సెకండుకు 24 ఫ్రేముల కన్న ఎక్కువ గ్రహించలేని ఈ కన్నేనా మన నమ్మకానికి, అపనమ్మకానికి ఆధారం? ఆలోచించండి!

(నిజానికి ఈ 24 ఫ్రేముల పరిమితి కంటది కాదు—మెదడుది. కన్ను 48 ఫ్రేములదాకా స్వీకరించగలదు కాని, సెకండుకు 50 సార్లు కన్న ఎక్కువ వేగంగా ఏది జరిగినా కన్ను తీసుకో లేదు. దీనిని 'క్రిటికల్ ఫ్యూషన్ ఫాక్టర్' ( సి. ఎఫ్. ఎఫ్. ) అంటారు. 33 ఆర్. పి. ఎం. ఉన్న ఘంటసాల రికార్డును 45 ఆర్. పి. ఎం. వేగం మీద వేస్తే ఆషాభోస్లేలాగ వినిపిస్తుంది. అలాగే సి. ఎఫ్. ఎఫ్. మారిన కొద్దీ ఒకే దృశ్యం వేర్వేరుగా కన్పిస్తుంది. కనుక కన్ను ఉపయోగానికి పరిమితులున్నాయని తెలియాలి.)

ఇంకో ఉదాహరణ:

— ఇంద్ర ధనస్సులోని ఏడు రంగులలో

**వాకాటి పాండురంగారావు**



ఎరుపు యొక్క వేవ్ లెంగ్త్ 0.00007 సెం. మీ., ధనస్సు యొక్క ఆ చివర ఉన్న వయొలెట్ రంగు వేవ్ లెంగ్త్ 0.00004 సెం. మీ. అనగా ఈ రెండు వేవ్ లెంగ్త్‌ల నడుమనున్న కాంతి (రంగులు) మాత్రమే కన్నుకు తెలుస్తాయి. ఒక పదివేలవ వంతు వేవ్ లెంగ్త్ పెరిగినా, తరిగినా అది మనకు కనబడదు. ఆ కంటితోనేనా మనం సత్యాసత్యాల నిగ్గు తేల్చేది!

కాదు.

కనుక, కంటితో చూడగలదానిని కంటితో చూస్తాం. అలా చూడలేని దానిని ఇంకోలా చూస్తాం. అంతకుముందుగా అలాటి దంటూ ఏ దయినా ఉందా అని తెల్సుకోవాలి. ఉంది అంటే ఎలా చూడ్డం అని వెతకాలి. దాని పేరు సైన్సయినా సాంఖ్యయోగమయినా దారి ఇంతేకద!

రైల్వే స్టేషన్‌లో బరువు తూకంవేసే యంత్రం ఉంటుంది. ఆ యంత్రం మీద చిన్న బంగారు ఉంగరం ఉంచండి. ఆ ముల్లు కించిత్తయినా కదలదు. అంచేత ఆ ఉంగరం లేనట్లేనా? దానికి విలువ లేనట్లేనా?

ఈ జిజ్ఞాసనే ఫ్రాన్సిస్ బేకన్ (1561—1626) అన్న కవి ఈ విధంగా వర్ణించాడు:

''ఇఫ్ ఎ మాన్ విల్ బిగిన్ విత్ సెర్టనిటీస్, హి షల్ ఎండ్ ఇన్ డౌట్స్, బట్ ఇఫ్ హి విల్ బి కన్టెంట్ టు బిగిన్ విత్ డౌట్స్ హి షల్ బి సెర్టన్...''

అందుకనే విగ్రహ విధ్వంసకుడు చలం వెళ్ళి వెళ్ళి భగవాన్ పాదాల దగ్గర ఇరుడి పోయాడు. (మనకు అనుకూలం గనుక, అర్థం అవుతుంది గనుక—సగం చెప్పి ఒప్పుకుని రెండో సగం కేసి ఇబ్బందిగా మొహం పెట్టడం మాక్స్ ముల్లర్ చెప్పిన మొదటి తరహా నాస్తికత అవుతుంది.)

విప్లవవాది అరవింద ఘోష్ ఆధిమానస తత్త్వానికి ఎదిగాడు.

కర్మకాండతో బయలుదేరిన బ్రాహ్మణులెందరో బంధ్యాలు తెంపేసి దేశ సేవలోనూ, సంఘ సంస్కరణలోనూ తేలారు.

ఇది కరెక్టు, అది కాదు — అన్నది కాదు ప్రధానం.

నమ్మినా, నమ్మకపోయినా—

విశ్వసం అయినా, విరక్తివం అయినా—

నువ్వు నువ్వుగా ఉంటున్నావా? లేక హెచ్. ఎమ్. వి. నా అన్నది ప్రశ్న!

ఈ నమ్మక, అపనమ్మకాల చదరంగపు గళ్ళమీద మానవ చరిత్ర ఏయే ఆటలు ఆడిందో చదివితే— ''మన హీరో మోహన్ సుశీలను పెళ్ళి చేసుకుంటాడా, లేక శకుంతలనా?'' — అన్నంత థ్రిల్లింగ్‌గా ఉంటుందండీ! 'వాల్మీకి'ను ప్రసన్నం చేసుకోవడానికి వల్లకాట్లో వల్లభరావు చేసిన పూజ అంత సస్పెన్స్‌తో ఉంటుంది!

నిజం! ★

**(వచ్చేవారం - సైన్సు: అనుకుంటోంది, అనలుది.)**

భూమ్యాకాశాలు ఢీ కొన్నవా అన్నట్టుగా, పది బాంబులు ఒక్కసారిగా ప్రేలినట్టుగా, ఆకాశంలోంచి పిడుగులు రాలినట్టుగా పెద్ద ప్రేలుడు వినవచ్చింది.

ఇద్దరం కుర్చీల్లోంచి అదిరి పడి లేచాం! ఒకరి ముఖాలు ఒకళ్ళం చూసుకున్నాం!

రెడ్డిగారి ముఖంలో శతకోటి కాంతులు వెలిగినయ్

“అదే! అదే! సందేహం లేదు! నా మందు ప్రేలిపోయింది. ఆ కుక్క ప్రేలుడులో పొడిపొడి అయి ఉంటుంది! చాలా దూరంగా వినబడుతూంది. అంటే ప్రేలుడు పదార్థం ఊరికి దూరంగా నిర్జనమైన చోటే జరిగినట్టనిపిస్తుంది” అన్నాడు ఆనందంగా.

ప్రేలుడు ప్రమాదంలో అక్కడ ఎంతమంది నష్టపడ్డారో ఏమో అని నేను చింతించాను. రెడ్డిగారు మటుకు తన ప్రయోగం మంచి ఫలితాల నిచ్చిందని సంతోషిస్తున్నాడు.

“పదండి! బయటికి వెళ్ళి చూద్దాం, ఏ పాటి నష్టం జరిగి ఉంటుందో! కానీ అక్కడ పేలుడు సంభవించటం మీ ప్రయోగ ఫలితమేనని పొరపాటున కూడా నోరు జారకండి. ముందు మనిద్దర్నీ అరెస్టు చేస్తారు. లేదా కోపోద్రిక్తులైన ప్రజలే మనల్ని రాళ్ళతో కొట్టి చంపేయగలరు. మన కుక్క ఆనవాలు లేకుండా రూపు మాసిపోయి ఉంటుంది. కనక మన కుక్క మూలంగా ప్రేలుడు సంభవించిందని ఎవరూ పసిగట్టలేరు. కనక మీరు మౌనంగా ఉండటం ముఖ్యం” అన్నాను.

రెడ్డిగారు సరేనని ఒప్పుకున్నారు.

ఇంకా చీకటిగానే ఉంది. ఇద్దరం ఆతృతగా బయటకు పరుగెత్తాం. గేటు తాళం తీసి గేటు తెరిచామో లేదో మాకు మూర్ఛ వచ్చినంత పనయింది.

రెడ్డిగారి కుక్క టైగర్ అప్పటి దాకా గేటు దగ్గర చడీ చప్పుడు లేకుండా కాచుకుని కూర్చున్నది కాబోలు, మేం గేటు తెరవగానే మామీదకు చటాలున దూకింది. ఇద్దరం వెనక్కు తూలి గోడకు కరుచుకున్నాం.

“అరె! టైగర్! మన టైగరే! మరి ప్రేలుడు సంభవించింది ఎక్కడ?” ఆశ్చర్యంగా అరిచాను.

‘నేను‘ ముందేఅనుమానిస్తున్నాను మన టైగర్ ఆ ప్రేలుడు మందుని తిని ఉండదని! ఆ గండుపిల్లి ఉండే అది దొంగచాటుగా వచ్చి తినేసి ఉండాలి. దాని దొంగబుద్ధికి సరైన శాస్తే అయింది. మనం అనవసరంగా ఈ టైగర్‌ని అనుమానించి రాత్రంతా అవస్థల-పాలయాం!” రెడ్డిగారికి కళ్ళు ఆనందంతో మెరుస్తున్నాయ్.

చివరకు అదీ జరిగినకథ! ప్రొఫెసర్ రెడ్డిగారి టైగర్ పసిబిడ్డలా నిజంగానే అమాయకురాలు! ఏమీ ఎరగదు. మంచు పర్వతం ఎంతగా ప్రేలుతుందో టైగర్ కూడా అంతే నిరపాయకరమైనది. గత పది గంటలుగా ఆ కుక్కతో మేం పడరానిఅగచాట్లు పడ్డాం, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని.

నేనూ రెడ్డిగారూ, టైగర్ ముగ్గురం ప్రేలుడు సంభవించిన చోటికి పరుగెత్తాం. అప్పటికే అక్కడ జనం పోగయారు.

ఊరికి మైలు దూరంలో నివాస స్థలాలకు దూరంగా మైదానంలో గండుపిల్లి ప్రేలిపోయింది. అందువల్ల ఎవరికీ ప్రాణనష్టం కానీ, ఆస్తినష్టం కానీ జరగలేదు.

ప్రేలుడు సంభవించిన చోటులో బావి లాగ పెద్ద గొయ్యి పడింది. గండుపిల్లి నామరూపాలు లేకుండా పోయింది. కనీసం దాని అవశేషాలుకూడా కనిపించ లేదు.

పోలీసులుకూడా రంగం లోకి వచ్చారు మరునాడు. ప్రొఫెసర్ రెడ్డిగారు మౌనంగా ఉండిపోయారు. పోలీసుల విచారణలో ఏమీ అంతు చిక్కలేదు. ఏ కారణంగా ప్రేలుడు సంభవించిందో ఎవరూ కనుక్కో లేకపోయారు.

బహుశా ఎవరైనా సంఘ విద్రోహులు బాంబులతో ఊరి మీదకు దాడికి వచ్చి ఉంటారనీ, ఊళ్ళోకి రాకముందే వాళ్ళ దగ్గరి ఆయుధాలు ప్రేలిపోగా వాళ్ళు వెనక్కు తిరిగి పారిపోయి ఉంటారనీ ఊహాగానం చేశారు.

ఇప్పటికీ ఎక్కడైనా అల్సేషియన్ కుక్క కానీ గండుపిల్లి కానీ కనిపిస్తే ఆ నాటి రాత్రి రెడ్డిగారింట్లో ప్రేలుడుకి ముందు జరిగిన సంఘటనలే గుర్తుకు వచ్చి, నాకు నవ్వు వస్తూంటుంది. *



ఎలాగమ్మా ఆ Idiot ని పెళ్ళి చేసుకోమంటావు. శుద్ధ పల్లెటూరు, పిల్లను చూడ్డానికి వెళ్ళినప్పుడు ఏదో ఒక ఘోరమయిన చీరె కట్టుకొని వచ్చింది.
రాగమాలిగ చీరెలుగురించి తెలుసా అని అడిగితే స, రి, గ, మ అని పాడ్డం మొదలుపెట్టింది.

**రాగమాలిగ పట్టు చీరెలు,**
మూవ్ ఆర్కేడ్, పానగల్ పార్కు వద్ద,
నాగేశ్వరరావు రోడ్, టి. నగర్,
మద్రాసు—600017.
( ఆదివారం షాప్ తెరిచే ఉంటుంది )